క్లుప్తంగా

సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన సమాజం

• ఏపీసీఎన్ఎఫ్ రీజనల్ కో ఆర్డినేటర్ ప్రకాష్



మాట్లాడుతున్న ఏపీసీఎన్ఎఫ్ కో ఆర్డినేటర్ ప్రకాష్, తదితరులు

పూసపాటిరేగ: సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చునని ఏపీసీఎన్ఎఫ్ రీజనల్ కో ఆర్డినేటర్ ప్రకాష్ అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీసీఎన్ఎఫ్, వెలుగు సమఖ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ సేంద్రియ వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలన్నారు. నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమి సారవంతమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో డీపీఎం సోమినాయుడు, వెలుగు ఏపీఎంలు అరుణ, అచ్యుతరావు, మండల సమైక్య అధ్యక్షురాలు చిల్లా రమణమ్మ, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది కమల, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానానికి దారి కల్పించాలంటూ వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నెల్లిమర్ల: గ్రామంలోని శ్మశానానికి దారి కల్పించాలని కోరుతూ తమ్మాపురం గ్రామానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్ సుదర్శనరావుకు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్మశానికి వెళ్లే దారిని కొంతమంది ఆక్రమించుకున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దీనికి తహసీల్దార్ స్పందిస్తూ శ్మశానానికి వెళ్లే దారి కోసం ప్రభుత్వ స్థలాన్ని ఇప్పటికే మార్కింగ్ చేసి ఇచ్చామన్నారు. ఆ స్థలాన్ని బాగు చేసుకుని, దారి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ సురేష్

భోగాపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ ఎం. సురేష్ సోమవారం ప్రారంభించారు. వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చిన వారు ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో డీటీ సుభాష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


హుండీ ఆదాయం రూ.2,78,702



హుండీల లెక్కింపును పర్యవేక్షిస్తున్న దేవదాయశాఖ ఈఓ, గ్రామ పెద్దలు

చీపురుపల్లి: మెట్టపల్లిలోని గొల్లపేరంటాల అమ్మవారి ఆలయంలో హుండీల ద్వారా రూ.2,78,702 ఆదాయం లభించినట్లు దేవదాయశాఖ కార్యనిర్వాహక అధికారి బి.శ్రీనివాస్ చెప్పారు. అమ్మవారి ఆలయం వద్ద సోమవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈనెల 13 నుంచి 16 వరకు మూడు రోజులు అమ్మవారి జాతర మహోత్సవాలు జరిగాయి. భక్తుల నుంచి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బూటు శ్రీను, వెంపడాపు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎడ్ల పరుగు పోటీలు



పరుగు తీస్తున్న ఎడ్లు

వేపాడ: వీలుపర్తి పంచాయతీ పరిధిలోని చినదుంగాడ, పెదదుంగాడ గ్రామాల ఇలవేల్పు త్రిపురాంబ అమ్మవారి తీర్థం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఎడ్ల పరుగు పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో 10 ఎడ్ల బళ్లు పాల్గొనగా, మొదటి మూడుస్థానాల్లో నిలిచిన ఎడ్లకు సంబంధించిన యజమానులకు నిర్వాహకులు, గ్రామపెద్దలు నగదు బహుమతులు అందజేశారు. భక్తులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

పదో తరగతి పరీక్షలు ప్రారంభం



పూసపాటిరేగ: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు

పూసపాటిరేగ: మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆర్డర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, ఎస్‌టీ ఫ్రాన్సిస్ పాఠశాల, ఓక్‌ల్యాండ్ పాఠశాల, రెల్లివలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1058 విద్యార్థులు తెలుగు పరీక్ష రాశారు. పూసపాటిరేగలో చీఫ్‌లుగా బి.శంకరరావు, బి.పాపినాయుడు, ఎ.రాజ్‌కుమార్ వ్యవహరించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

1282 మంది హాజరు..

నెల్లిమర్ల: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మండల వ్యాప్తంగా 1282 మంది హాజరయ్యారు. సతివాడ ఆదర్శ పాఠశాల, రామతీర్థం, అలుగోలు, మొయిద, పారసాం జెడ్పీ ఉన్నత పాఠశాల, నగర పంచాయతీలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మొదటి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఏడు కేంద్రాల్లో 1290 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 8 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ యూఎస్ఎన్ మూర్తి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై బి. గణేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

డెంకాడలో..

డెంకాడ: మండలంలోని పెదతాడివాడి వద్ద ఉన్న మెర్సీమిషన్, ఏపీఎస్పీ బెటాలియన్‌లో ఉన్న ఎస్‌వీఎస్, జొన్నాడ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష రాశారు. మెర్సీమిషన్ పాఠశాలలో 228 మందికి గాను 224 మంది.. ఎస్‌వీఎస్ పాఠశాలలో 168 మంది విద్యార్థులకు గాను 166 మంది.. జొన్నాడ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 145 మందికి 145 మంది పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



ఏపీఓ ఆదిబాబు, కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబును సన్మానిస్తున్న ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి, అధికారులు

• ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి

భోగాపురం: అంకితభావంతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ ఏపీఓగా పనిచేసి బదిలీపై చీపురుపల్లి మండలం వెళ్లిన మహాదాసు ఆదిబాబును, కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసి పూసపాటిరేగ మండలం వెళ్లిన రాంబాబును సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎన్నాళ్లు ఉద్యోగం చేశాం అని కాకుండా.. ఎంత నిబద్ధతతో పనిచేశామన్నదే ముఖ్యమన్నారు. బదిలీ జరిగిన ప్రదేశంలో కూడా బాగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ గాయత్రి, అడ్మిన్ స్టేట్ ఆఫీసర్ కామేశ్వరరావు, ఏపీఓ భాగ్యలక్ష్మి, ఏపీఎం జగదీష్, ఎంఈఓ – 2 బాలిపల్లి చంద్రమౌళి, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది, సర్పంచ్ బైరెడ్డి రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చర్యలు

విజయనగరం క్రైమ్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టం చేశారు. ఈ మేరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై సోమవారం దాడులు చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు నగర శివారు ప్రాంతాలు, లే అవుట్లలో పోలీసులు దాడులు చేపట్టి 283 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ మేరకు మందుబాబులకు స్థానిక వన్‌టౌన్‌లో సీఐ శ్రీనివాస్ కౌన్సెలింగ్ నిర్వహించారు.

డిగ్రీ కళాశాలకు సొంత భవనం కేటాయించాలి..

విజయనగరం గంటస్తంభం: పట్టణంలో 2019లో ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు జి. సూరిబాబు అన్నారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలకు సొంత భవనం కేటాయించాలని కోరుతూ కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ.. విద్యల నగరం విజయనగరంలో విద్యార్థులు ఇబ్బంది పడడం దారుణమన్నారు. తరగతి గదులు చాలక ఒకపూట మాత్రమే తరగతులు నిర్వహించడంతో, కోర్సులు పూర్తవ్వడం లేదన్నారు. దీంతో అటు సంస్కృత కళాశాల విద్యార్థులు, ఇటు డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కె.రాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విజయనగరం ఫోర్ట్: దాసన్నపేట సబ్‌స్టేషన్‌లో కొత్త బ్రేకర్ నిర్మిస్తున్నందున పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకు సరఫరా ఉండదని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.త్రినాథరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగపూర్ సిటీ, జమ్ము, నారాయణపురం, పడాలపేట, ఆనందపురం, బ్యాంక్ కాలనీ, తాడివాడ, సీఆర్‌నగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు ఈపీఎఫ్ కార్యాలయం ముట్టడి

నెల్లిమర్ల: వివిధ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చేపట్టనున్న ఈపీఎఫ్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈపీఎఫ్ పింఛన్‌దారుల సంఘ జిల్లా నాయకుడు కిల్లంపల్లి రామారావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన జరజాపుపేటలో పర్యటించి ఈపీఎఫ్ లబ్ధిదారులతో మాట్లాడారు. కనీస పింఛన్ రూ. 9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సొమ్ము లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం తన దగ్గర ఉంచుకుని కేవలం రూ.1000, రూ.1500 పింఛన్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. అంతేకాకుండా కార్మికుల సొమ్మును కార్పొరేట్లకు ధారాదత్తం చేసి కార్మికులకు అన్యాయం చేయడం తగదన్నారు. కార్మికులకు కనీస పింఛన్ రూ.9 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పింఛన్‌దారుల సంఘ నాయకులు కనకల పద్మనాభం, మొయిద పాపారావు, ఎం. సత్యారావు, కె. సూరిబాబు, ఎస్.సూర్యారావు, బి. ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

జీతాలు మంజూరు చేయండి..



సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్న శానిటేషన్ సిబ్బంది, ఆయాలు

విజయనగరం గంటస్తంభం: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు, ఆయాలకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే మంజూరు చేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ అంబేడ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శానిటేషన్ వర్కర్లు, ఆయాలను ఫుల్‌టైమ్ వర్కర్లగా గుర్తించి, కనీస వేతనం రూ.12 వేలు ఇవ్వాలన్నారు. ప్రతి 50 మంది పిల్లలకు ఒక ఆయాను నియమించాలని, ఈఎస్ఐ, పీఎఫ్, చట్టపరమైన సెలవులు, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. డిమాండ్లు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శారద, కృష్ణవేణి, సన్యాసమ్మ, ఉమామహేశ్వరి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

• సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు సూర్యనారాయణ



తహసీల్దార్ గోవిందకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

పూసపాటిరేగ: అడ్డగోలుగా ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. సూర్యనారాయణ డిమాండు చేశారు. సీపీఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రూ అప్ చార్జీల పేరిట వినియోగదారులపై అదనపు భారం వేయడం తగదన్నారు. తక్షణమే ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. అలాగే పూసపాటిరేగ చాకలివీధి, కెల్లవీధిలో ఎంతో కాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. అన్యాక్రాంతమైన దళితుల డీ పట్టా భూములు, కొండ, గెడ్డ పోరంబోకు భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ తాడ్డి గోవిందకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పూసపాటిరేగ సర్పంచ్ టొంపల సీతారాం, దేబార్కి అప్పారావుతో పాటు పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్రపతి, పీఎం ఫొటోలు



అధికారులకు ఫొటోలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

నెల్లిమర్ల: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటోలు పెట్టాలని అధికారులకు బీజేపీ నాయకులు కోరారు. నెల్లిమర్లలోని తహసీల్దార్, మండల పరిషత్, నగర పంచాయతీ, పోలీస్‌స్టేషన్‌లను బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్, మండల అధ్యక్షుడు మైపాడ ప్రసాద్, తదితరులు సోమవారం సందర్శించారు. సంబంధిత అధికారులకు రాష్ట్రపతి, పీఎం ఫొటోలు అందజేశారు. సీఎం చంద్రబాబు ఫొటోతో పాటు ఆ ఫొటోలు కూడా కార్యాలయాల్లో వేలాడదీయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు చందక గోవింద్, ఆల్తి సల్లిబాబు, నడిపేన నారాయణమూర్తి, సూర్యనారాయణ, నాగార్జున, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

నెల్లిమర్ల: డాక్టర్ బీఆర్ అంబేడకర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో క్షయ వ్యాధిపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ప్రముఖ వైద్యుడు చుక్క వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కె. ఉషారాణి మాట్లాడుతూ... క్షయవ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నిర్ధారణ, చికిత్సా మార్గాలపై అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక దగ్గు, రాత్రి వేళల్లో జ్వరం, బరువు తగ్గడం, అలసట, ఛాతిలో నొప్పి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. క్షయ వ్యాధికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త సీహెచ్ మన్మథరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

ఉపాధి వేతనదారుల నిరసన..

నెల్లిమర్ల మండలంలోని కొండగుంపాంలో ఉపాధి వేతనదారులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు పాపారావు, సూరి మాట్లాడుతూ.. వేతనదారులకు తక్షణమే వేతనాలు చెల్లించాలన్నారు. జనవరి నెల నుంచి నేటి వరకు వేతనాలు చెల్లించకపోవడంతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వేసవి దృష్ట్యా ఒక్క పూట పని పెట్టాలని, అలాగే 200 రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామస్వామి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. – నెల్లిమర్ల రూరల్



మద్దతు ధర ప్రకటించాలి..

ఎనభై కిలోల జీడి పిక్కల బస్తాకు రూ. 16 వేల మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి బుద్దరాజు రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. జీడి పంట పండే ప్రాంతాలలో రసం తీసే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గొంప కృష్ణమూర్తి, సన్యాసిరావు, పెదరాము, తదితరులు పాల్గొన్నారు. – విజయనగరం ఫోర్ట్



ఒకే ఒక్క వినతి..

విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఒకేఒక్క వినతి వచ్చింది. టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి వచ్చిన వినతిని కమిషనర్ పల్లి నల్లనయ్య స్వీకరించారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు. – విజయనగరం



నగర అభివృద్ధే ధ్యేయం

• నగర మేయర్ విజయలక్ష్మి



మాట్లాడుతున్న నగర మేయర్ విజయలక్ష్మి

విజయనగరం: నగర అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా అజెండాలో పొందుపరిచిన 80 అంశాలను చర్చించగా.. మూడు అంశాలను వాయిదా వేసి మిగిలిన అంశాలను సభ్యులు ఆమోదించారు. సమావేశం అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. అందరి సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆదాయ వనరులను పెంచుకుని నగర అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్ మాట్లాడుతూ.. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పటిష్ఠ కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. దోమలను లార్వా దశలోని నశింపజేసేందుకు అవసరమైన ఫాగింగ్ యంత్రాలు సమకూర్చాలన్నారు. సమావేశంలో కమిషనర్ పల్లి నల్లనయ్య, సహాయ కమిషనర్ కె.అప్పలరాజు, స్టాండింగ్ కమిటీ సభ్యులు అల్లు చాణక్య, సుంకరి నారాయణ స్వామి, రేగాన రూపాదేవి, జీవీ రంగారావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకోవాలి..



డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆరోగ్యమిత్రలు

• ఆరోగ్యమిత్ర కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ప్రదీప్

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్యసేవ) పథకంలో 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని వారిని కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం అమలు చేయాలని ఆరోగ్యమిత్ర కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ప్రదీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్, డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉన్న వారికి ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ఉంటూ మృతి చెందిన వారి కుటుంబానికి రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అలాగే రిటైరన వారికి రూ. పది లక్షల ఆర్థిక సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పైడిపునాయుడు, మురళీధర్, శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.